
# అమ్మమ్మ ముద్ద

- పి.వి. రామకృష్ణ

పాత రామన్నపేట మంచినీళ్ళ పంపు పక్కన రావిచెట్టు ఎదురుగా - అమ్మమ్మ వాళ్ళ ఇల్లు. ఆ ఇల్లంటే సుదర్శనానికి ఎంతో ఇష్టం. ఆకుపచ్చరంగు చెక్కగేటు - తీస్తోంటే ఒక లాంటి శబ్దం వచ్చేది.



ఆ శబ్దానికి అర్థం అమ్మమ్మ వాళ్లకి తను వచ్చాడని చెప్పటం అని చిన్నప్పుడు అనుకునే వాడు. లోపల్నుంచి తొంగి చూసే అమ్మమ్మ ''అమ్మో... పండు గాడు వచ్చేశాడు'' అనగానే సిగ్గు ముంచుకొచ్చేసేది. లోపలకెళ్ళగానే కరివేపాకు చెట్టు - కనకాంబ రం మొక్కలు - శంఖం పూల మొక్కలు - కాశీరత్నం తీగలూ అన్ని టి వంక క్షేమమా! అన్నట్లు చూసేవాడు. అవన్నీ ఆ ఇంట్లోనే ప్రత్యేకంగా పుట్టినట్టుండేవి. దీపావళికెళ్తే - వరండా గట్టు మీద బుజ్జి పిన్నీ, చిన్నాయ్ పిన్నీ పక్కపక్కన కూర్చుని పిస్తోళ్ళతో రీళ్ళు ఠాప్ ఠాప్‌మని పోటీలుపడి కాలుస్తూ కనిపించేవాళ్లు. 'వీళ్ళేమిటి బొమ్మలు పెట్టకుండా బాంబులు పేలుస్తున్నారు?' అంటే అమ్మ మొట్టికాయ వేసి 'బొమ్మలు పెట్టేది సంక్రాంతికి' అని చెప్పేది. లోపల తాతయ్య పడక కుర్చీలో కూర్చుని పంచాంగం చదువుతూ వుండేవాడు. అమ్మమ్మ మడి బట్టల్లో వంట చేస్తూ వుండేవాళ్ళు. వాసు మావయ్య పుస్తకాలు చదువుతూ, రమణి పిన్ని (తాతయ్యంటే భయం) రేడియో సౌండ్ చిన్నగా పెట్టి దానికి చెవి ఆన్చి పాటలు వింటూ కూర్చునే వాళ్లు. సుబ్బి మావయ్య, సత్తి మావయ్యల సంగతి గుర్తు లేదుగానీ తాతమ్మ మాత్రం చిన్నపిల్లలా ఓ గుండ్రాయి పట్టుకుని పిస్తోలు బిళ్ళలు ఠపఠపా కాలుస్తుండేది.

గేటు శబ్దమై తనని చూడగానే మాత్రం - అందరిలోనూ ఒక్కసారిగా చైతన్యం వచ్చినట్లయేది. ఎవరు ముందు చూసేవాళ్ళో తెలీదు. చేస్తున్న పనులన్నీ ఆపేసి అందరూ ఎదురొచ్చేసే వాళ్ళు.

ఎంత బావుండేది ఆ అనుభవం!

ఆ తొమ్మిది మంది - 'తనవాళ్ళు' - అంతమంది ఒక్కసారిగా అక్కడ కనిపించే సరికి తబ్బిబ్బయిపోయేవాడు. స్కూలు బాధలు - రైల్వేస్టేషన్ నుంచి నడిచొచ్చిన కాళ్లనొప్పులు అన్నీ మరచిపోయేవాడు. నడిస్తే అమ్మ కొనిపెడతానన్న సోడా గురించి కూడా. అమ్మ చీర వదిలేసి ఒక్క గెంతుతో లోపలకు పరుగెత్తి ఎదురొచ్చే సుబ్బి మావయ్యనో చిన్నాయ్ పిన్నినో గట్టిగా కౌగిలించేసుకునేవాడు.

* * *

పదేళ్ళ క్రితం దాకా అదే దృశ్యం - ప్రతి దీపావళికీ. ఆరోజు కూడా దీపావళే. కానీ ఈ దృశ్యం మరోలా వుంది.

లంకంత ఇంట్లో బుజ్జి పిన్ని, చిన్నా య్ పిన్ని, రమణి పిన్ని, సుబ్బి మావయ్య, సత్తి మావయ్య, వాసు మావయ్య తాతమ్మ - తాతయ్య ఎవరూ లేరు.

ఒక్క సుదర్శనమూ - అమ్మమ్మ తప్ప.

అందరూ పెళ్ళిళ్ళ పేరు తో, ఉద్యోగాల పేరుతో దేశం మీదకి ఇసుకలా ఎప్పుడో విసిరివేయబడ్డారు. తాతయ్య, తాతమ్మలు గోడమీది ఫ్రేముల్లోకి మారేరు.

సుదర్శనం గతాన్ని తలచుకుంటూ అరుగుమీద దిగులుగా కూర్చున్నాడు. లోపల గదిలో నవారు మంచం మీద

అమ్మమ్మ బాధతో మెలికలు తిరుగుతోంది.

"శ్రీరామా! ఎక్కడున్నావు నాయనా? నన్ను తీసుకెళ్ళిపోరాదూ. కడుపులో బాధ భరించలేకుండా వున్నాను... అమ్మ్..మ్మ్.. మ్మా...! "

ఆవిడ పొట్ట లావుగా ఉబ్బి వుంది.

కడుపులోని కాన్సర్ వ్రణం తన ఉనికిని గుర్తుచేస్తూ కొద్దిగా పక్కకు జరిగింది.

"అవును, సుదర్శనం ఏమయ్యాడు?"

* * *

లెక్చరర్ అడిగిన ప్రశ్నకి కుర్రవాళ్ళు ముఖముఖాలు చూసుకున్నారు.

"తెలీదు మాస్టారూ. అమ్మమ్మ వాళ్ళ ఊరు వెళతానని చెప్పాడు. ఇంకా రాలేదేమో"

"ఇంకా రాకపోవటం ఏమిటి? ఈ క్లాసులకి హాజరుకాకపోతే, నెలలో పరీక్షలున్నాయ్, ఎలా అందుకోగలడు? "

"..."

"అతనికేమైనా పిచ్చి పట్టిందా? హాస్టల్లో కూర్చుని బుద్ధిగా చదువుకోకుండా ఇలాంటి సమయంలో ఊరుకెళ్ళి కూర్చోవటం ఏమిటి? అక్కడ ఏ రాచకార్యాలు వెలగబెడుతున్నాడుట? "

* * *

చెంబుడు నీళ్ళు విసురుగా కొట్టాడు.

నేలమీది వాంతి అసహ్యంగా లేదు. భయంకరంగా వుంది. ఇందాక తాగిన కప్పు టీ కూడా వచ్చేసింది. అది రక్తంతో కలిసి అదోలాంటి ముదురు వర్ణంలా కనిపిస్తోంది. మృత్యువు రంగు ఎరుపా, నలుపా అన్నట్లు.

అమ్మమ్మ నీరసంగా మూలిగింది. " ఇలాంటి పనులు నీతో చేయించుకోవాల్సి వస్తుందని కల్లో కూడా అనుకోలేదు నాన్నా... చూస్తోంటే ఎప్పుడు చచ్చిపోతానా అనిపిస్తోంది"

అతని మనసు కలుక్కుమంది. ఎలాంటి పనులు? అసహ్యం వున్న వాడు 'వాంతిని కడగటం' అనుకుంటాడు. అసహ్యం లేకపోతే 'నీళ్ళు కొట్టట'మేగా. అతడేమీ మాట్లాడలేదు.

ఆవిడ నిస్సహాయంగా "నాన్నా! నన్ను మనసులో తిట్టుకుంటున్నావా? " అంది.

"తిట్టుకునే వాడినైతే ఇక్కడికి ఎందుకొచ్చే వాడిని అమ్మమ్మా? ఎవరు వచ్చి సేవలు చేయమని చెప్పారని"

అమ్మమ్మ నిట్టూర్చింది. "నిజమే నాన్నా. ఇంత మంది వున్నారు. నీకే పట్టిందా? ఏనాడో రుణం. అంతే. అది ఒకరు చెప్తే రాదు, వద్దన్నా పోదు. తీర్చుకోవలసిందే. కానీయ్.. ఇంకా ఎంతకాలం రాసిపెట్టుందో చూద్దాం..."

అతడు జావ కలపటానికి అక్కడ్నుంచి కదలబోతుండగా "నాన్నా... బుజ్జిని ఒకసారి చూడాలనుందిరా. కొంచెం పిలవగలవా? " అంది.

అతని ముఖం మ్లానమైంది. 'ఎందుకు ఆవిడ మీద నీకంత భ్రాంతి? " అని అడుగుదామని ఆగిపోయాడు. ఆవిడకి నువ్వు పంపించే పెన్షన్ డబ్బుల మీద తప్ప నీ మీద ఇసుమంతయినా ప్రేమ లేదని తెలుసు కదా. అయినా ఎందుకీ మమకారం? అని కూడా అడుగుదామనుకున్నాడు. కానీ జవాబు తెలుసు. ఈ ప్రేమ, ఆప్యాయత, మమకారం వగైరాలు వున్నాయే, అవి రీజనింగులూ తర్కాలూ ఆలోచించవు. మనం ఏం పొందుతున్నాం అని ఆలోచించే ప్రేమ - అది బుజ్జి పిన్నిది - అది స్వార్థం. ఏమీ పొందకపోయినా కూడా ప్రేమించగలగటం - అది అమ్మమ్మది - తల్లి ప్రేమ. మమకారం.

వెళ్ళి బుజ్జి పిన్నికి ఫోన్ చేశాడు.

అదేదో జోకులాగా గలగల నవ్వు... "సీరియస్‌గా వుందా? అలా అనే, మొన్న నాలుగు రోజులు

ఈ ప్రేమ, ఆప్యాయత, మమకారం వగైరాలు వున్నాయే, అవి రీజనింగులూ తర్కాలూ ఆలోచించవు. మనం ఏం పొందుతున్నాం అని ఆలోచించే ప్రేమ - అది బుజ్జి పిన్నిది - అది స్వార్థం. ఏమీ పొందకపోయినా కూడా ప్రేమించగలగటం - అది అమ్మమ్మది - తల్లి ప్రేమ. మమకారం.



సెలవు పెట్టి పడిపడి వచ్చాం. ఏమీ కాలేదుగా. మనల్నందరినీ శ్రమ పెట్టటానికే ఆవిడ ఇలా హడావుడి చేస్తోంది" గల గల గల

అతడెక్కువ బతిమాలలేదు. బహుశా ఆవిడ రాననే అంటుంది - అనాలి - అనే ఆలోచనేదో మనసుని కరప్టు చేసి వుంటుంది. ముక్తసరిగా "సరే అయితే" అని పెట్టేశాడు.

రిసీవర్ అలా పెట్టేశాడో లేదో, ఫోన్ రింగవసాగింది. ఎత్తితే అమ్మ.

"ఏరా? నువ్వు అమ్మమ్మ దగ్గరున్నావా? " అంది.

"అవును" అన్నాడు సుదర్శనం.

"అదేమిటి? పరీక్షలప్పుడు చదువుకోకుండా అక్కడ..." ఇంతలో అమ్మ చేతిలోంచి లాక్కుని అతని తండ్రి దాదాపు అరిచాడు. " ఏరా? మాకు కనీసం చెప్పాపెట్టకుండా హాస్టల్ నుంచి సరాసరి అక్కడకు వెళ్ళిపోయి ఆవిడకి సేవలు చేయటంలో నీ ఉద్దేశ్యం ఏమిటి? మాకు చెప్తే మేము ఆపేస్తాం అనేగా. మీ ఆఫీసు పనులు మీకున్నాయి, మీరెలాగూ రాలేరు, చెప్తే పరీక్షలున్నాయని నన్ను కూడా ఆపేస్తారు అనేగా నీ బోడి ఆలోచన. అక్కడికి నువ్వేదో పెద్ద మనసుతో వెళ్ళి సేవలు చేస్తున్నట్టు, మేము రాక్షసుల్లా నీ సేవాయజ్ఞానికి అడ్డు పడుతున్నట్టు - ఏం? మాట్లాడవేం? ఏమిటా పొగరు?"

ఏం మాట్లాడతాడు? నిజాలన్నీ ఆయనే చెప్పేసి, తమ తప్పుగా ఒప్పుకోవలసిన దాన్ని కూడా, ఎదురు ప్రశ్నించడం ద్వారా ఎదుటి వారి మీదకు నెట్టేసే ఆ ఎస్కేపిజానికి ఏమని జవాబు చెప్తాడు?

ఇంతలో అమ్మ తీసుకుని " ఎలా వుంది అమ్మమ్మకి? " అంది.

ఎంతో చెబ్దామనుకున్నాడు. మీరొకసారి వస్తే ఆవిడ ఎంతో సంతోషిస్తుంది. మిమ్మల్ని ఈ చివరి దశలో అయినా కనులారా చూసుకుంటే ఆ తరువాత కన్నుమూసినా అంత వెలితిగా వుండదు, అమ్మా రండి. ఒక్కసారి రండి. ఆవిడ ఎన్నో చెప్పాలనుకుంటోంది. కానీ నాకూ ఆవిడకీ మధ్య వున్నాయే రెండు తరాలు, అవి ఆపేస్తున్నాయి. ఎంతసేపూ నన్ను చూసి కుమిలిపోవటం తప్ప, తన బాధని నాతో పంచుకోలేక పోతోంది. ఒక్కసారి రండి.. ఒ..క్క..సా...రి...

"ఏరా? హాస్టల్‌కి ఎప్పుడు వెళుతున్నావ్? " విసురుగా లాక్కున్న నాన్న ప్రశ్నించాడు.

సుదర్శనానికి కళ్ళవెంబడి నీళ్ళు తిరుగుతున్నాయి.

"మాట్లాడవేరా? మీ హాస్టల్ వాళ్ళు ఫోన్ చేశారు. పరీక్షలేవో వస్తున్నాయట కదా. మీ మాస్టార్లు నీ గురించి అడుగుతున్నారుట"

"..."

"సేవలూ పుణ్యాలూ తరువాత. అంతమంది ఉన్నారు. నీ ఒక్కడికే పట్టిందా? పిచ్చి వేషాలు వేయక నోరు మూసుకుని ఇవాళో రేపో బయలుదేరి వెళ్ళిపో బుద్ధిగా చదువుకో. పరీక్ష పోయిందా చంపేస్తాను" లైను కట్టయింది.

అమ్మమ్మ గదిలోంచి పిలుపు వినిపించటంతో రిసీవర్ పెట్టేసి అక్కడకు వెళ్ళాడు సుదర్శనం.

అమ్మమ్మ ఆశగా " ఏమంది నాన్నా బుజ్జి?" అంది

"వ... వస్తానంది. వీలు చూసుకుని" అబద్ధం ఆడాడు.

"అలాగా" తనలో తాను సంతృప్తిగా నవ్వుకుంది. అంతలోనే ఆ నవ్వు మాయమయ్యేట్లు, కడుపులో ఏదో తన్నుతున్నట్టు బాధ... ఆవిడ తట్టుకోలేనట్టు "అమ్మ" అంది. అది పిల్లలు తన్నిన బాధా, కాన్సర్ వల్లా?

ఆవిడ ఆ బాధతో సతమతమౌతూనే, "నాన్నా! పెద్దోడికి కూడా ఫోన్ చేయి. వాడితో మాట్లాడతాను" అంది.

సుదర్శనం దు:ఖంతో కదిలాడు. ఏమిటీ వృద్ధాప్యం? కొడుకులూ కూతుళ్ళూ తప్ప మరో ఆశ ఉండదా? నంబరు కలిపి, ఫోన్ సెట్టుని ఆవిడ గది

లోకి తీసుకొచ్చి ఇచ్చాడు.

క్షణం తరువాత '' ఆ.. అవున్నాన్నా. నేను అమ్మ ని'' ఆవిడ కంఠం నూతిలోంచి వస్తున్నట్టుగా వుంది. అయినా ఆనందంగా వుంది. తృప్తిగా వుంది.

''...'' సుదర్శనానికి అటువైపు మాటలు విని పించడం లేదు. ( ఎలా వుంది అమ్మా? )

''బాగానే వుంది నాన్నా. ఎప్పుడొస్తావు ఇక్కడి కి? ''

(అక్కడికి రావాలా) ఆలోచన - (నిన్నే ఇక్కడికి వచ్చేయమంటే, అంతా కలిసి ఇక్కడే ఉండొచ్చంటే వినవు. ఏముందా ఆ ఇంట్లో? అదేదో ఇక్కడే ఉండొచ్చుగా)

ఆవిడ ముఖంలో కాంతి సగం తగ్గిపోయింది. ఆశ చావని స్వరంతో '' ఒక్కసారి రండి నాన్నా. మిమ్మల్ని చూడాలనుందిరా'' అంది.

(ఇప్పుడు రావాలంటే ఎలా కుదురుతుందమ్మా. అటామిక్ ఎనర్జీ మీద నా థీసిస్‌కి సర్టిఫికెట్ వచ్చింది. నాకు సన్మానం చేయబోతున్నారు. రాష్ట్ర పతి అబ్దుల్ కలామ్, ఐఐటి చాన్స్‌లర్లు, ముఖ్య మంత్రీ... ... ...)

''..కుదర...దా... నాన్నా? '' ఆవిడ ముఖం విషా దంగా మారింది.

(ఎలా కుదురుతుందమ్మా? అవతల రాష్ట్రపతి...)

ఆ మాటలే గనక సుదర్శనానికి వినిపించుంటే ఫోన్ లాక్కుని '' ఇవతల ఉన్నది అమ్మ - రాష్ట్రపతి కాదు, ఆ దేవుడికన్నా ఎక్కువైన అమ్మ - చావటా నికి సిద్ధంగా వున్న అమ్మ'' అని అరిచేవాడు. కానీ ఆవిడ తన 'చావు అస్త్రం' ప్రయోగించలేదు.

'ఒరేయ్ నాన్నా! నిన్ను చూడాలని ఉందిరా' అని ఒక తల్లి నోరు తెరుచుకుని కొడుకుని కోరితే, వాడు రావటానికి, ఆవిడ చచ్చిపోవాలా? తన చావుని కారణంగా చూపించుకోవాలా?

''సరే అయితే. ఉంటాను నాన్నా'' అంది.

(మంచిది)

వణుకుతున్న చేతులతో రిసీవర్ సుదర్శనం చేతికి అందించింది. అతడు దాన్ని క్రెడిల్ చేసి, ఫోన్ సెట్టు తీసుకెళ్ళి లోపల గదిలో పెట్టాడు.

అంతలోనే ఆవిడ గదిలోంచి పెద్ద శబ్దం విని పించింది. అతడు చటుక్కున అక్కడికి పరుగెత్తాడు.

కంటికి అడ్డుపడుతున్న కన్నీటి పొరల్లోంచి మసగ్గా అమ్మమ్మ - మంచాన్ని పట్టుకుని రక్తం వాంతి చేసుకుంటోంది.

ఎర్రని రక్తం...

దాన్ని పంచుకునేగా - వీళ్ళంతా పుట్టింది.

***

నాలుగు రోజులు గడిచాయి.

ఆవిడ ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ప్రతి పది నిమిషాలకీ వాంతి అవుతోంది. కడుపులో ఏదీ పడకపోవటం వల్ల శరీరమంతా శుష్కించిపో యింది. ముఖం పీక్కుపోయింది. ఆవిడ నీరసంతో అచేతనమైంది. కళ్ళు మాత్రం గాజు గోళాల్లా అటు ఇటూ కదుల్తూ, అప్పుడప్పుడు ఆకుపచ్చ రంగు చెక్కగేటు వైపు చూసేవి.

ఒకప్పుడు సందడి సందడిగా ప్రతి పూటా

ఆవిడ ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ప్రతి పది నిమిషాలకీ వాంతి అవు తోంది. కడుపులో ఏదీ పడకపోవటం వల్ల శరీరమంతా శుష్కించిపోయింది. ముఖం పీక్కుపోయింది. ఆవిడ నీర సంతో అచేతనమైంది. కళ్ళు మాత్రం గాజు గోళాల్లా అటు ఇటూ కదుల్తూ, అప్పుడప్పుడు ఆకుపచ్చ రంగు చెక్క గేటు వైపు చూసేవి.



ఎంతోమంది వచ్చిపోతుండే ఆ గేటు, అప్పుడు మాత్రం ఏ శబ్దమూ చేసేది కాదు. ఆ విషాదంలో తాను కూడా భాగం పంచుకుంటున్నట్టు నిశ్శ బ్దంగా వుండేది. నాలుగు రోజుల్లోనూ బుజ్జి పిన్ని రాకపోవటంతో ఆవిడకి అది అబద్ధమని అర్థమైపో యింది. అందుకే ఆ ఆశ కూడా పెట్టుకోలేదు.

ఆరోజు మధ్యాహ్నం మాత్రం గ్లూకోజ్ తాగాక, అది కాస్త కడుపులో ఇమిడినట్టు అనిపించాక 'నాన్నా పండూ' అని పిలిచింది.

సుదర్శనం వెళ్ళి ఆవిడ ఎదురుగా నిలబడ్డాడు.

ఆవిడ అతికష్టం మీద లేచి కూర్చొని, అతని పొట్ట మీద చేయి వేసి తడిమింది. ''ఇక్కడ ఏముంది'' చేయి కాస్త పక్కకు జరిపి '' ఇక్కడ ఏముంది'' అంది.

అతనికి దు:ఖం పెల్లుబికి వచ్చింది. చిన్నప్పుడు అలాగే అన్నం తిన్నాక పిలిచి కడుపు తడుముతూ '' ఇక్కడ ఏముంది - పప్పుందా? మరి కూర ఏది - ఇక్కడుందా? '' అంటూ ముద్దు చేసేది. అవే చేతులు - శుష్కించి ముడతలు పడినవి - అవే వేళ్ళు - ఆప్యాయతని స్పర్శగా ప్రకటిస్తూ - బలహీ నంగా వణుకుతున్నవి.

అతడు దు:ఖం ఆపుకోలేక ''అమ్మమ్మా'' అని ఏడుస్తూ ఆవిడని కౌగిలించుకున్నాడు.

ఆవిడ నవ్వింది '' ఎంత చేస్తున్నావు నాన్నా నా కోసం? ''

''అమ్మమ్మా...''

''నాన్నా.. నాన్నా...'' ఆవిడ అతని కన్నీళ్ళు తుడుస్తూ ''మరే.. మరే...'' అంది ''నేను.. నేను ఎలా తీర్చుకోగలనురా నీ రుణాన్ని'' అంటూంది. ''మరే.. మరే... నేను చచ్చి నీ కడుపున పుడతాను నాన్నా. నీ కడుపునే పుడతాను నాన్నా!! ''


''అమ్మమ్మా...''

''నాన్నా! దేని మీదా ప్రేమలు, ఆప్యాయతలు పెంచుకోకు. చఛ - ఊరుకో. ఏడవకు నాన్నా'' అతని ఏడుపు ఆగట్లేదు.

అప్పుడే కడుపులోకి వెళ్ళిన గ్లూకోజ్ ఇంకా బయటకు రాకపోవటంతో, ఆ శక్తిని ఎలాగైనా ఉప యోగించుకోవాలనుకుందేమో, ''నాన్నా. నాకో రెండు కాగితాలు, కవర్లూ తీసుకొస్తావా? ఉత్తరం వ్రాయాలి'' అంది. అతడు కన్నీళ్ళతోనే తెచ్చి ఇచ్చాడు.

ఆవిడ తీసింది. వణికే చేతుల్తో. అతి కష్టం మీద వ్రాసి, క్లుప్తంగా ముగించేసి, రెండిటి మీద క్యాలెండర్ మీదున్న అడ్రెసులు చూసి వ్రాసి, ''వీటి మీదున్న చిరునామాల వైపు చూడకుండా, వెళ్ళి డబ్బాలో వేసి వస్తావా?'' అంది.

అతడు తలూపాడు. ఆవిడ ''దయచేసి చూడకు'' అంటూ రెట్టించలేదు. ఒకసారి చెప్పిందిగా చాలు. తన మనవడి మీద ఆవిడకి ఆ మాత్రం నమ్మక



## చెక్ బుక్

న్యూ ఆర్లియన్స్‌లోని జెన్నిఫర్ రాబిన్సన్ ఓ సూపర్ బజార్‌లో క్యాషియర్‌గా పనిచేస్తోంది. ఏప్రిల్ 23 2001న అక్కడ సామాను కొన్న ఏష్లివిలియమ్ (20) అనే అతను, తాను కొన్న సామానుకి 297 డాలర్ల 98 సెంట్లకి ఓ చెక్ రాసి చ్చాడు. ఆమె రొటీన్‌గా అతని ఐడెంటిఫికేషన్ అడిగితే, ఓ కారు డ్రైవింగ్ లైసెన్స్ చూపించాడు. అది చూసి ఆమె నిర్ఘాంతపోయింది. కారణం అది ఆమెదే. సూపర్ బజార్ వెనక స్టాఫ్ కార్లు పార్క్ చేసిన చోట, ఏష్లి ఆమె కారు తలుపు పగలకొట్టి డాష్‌బోర్డ్ లోని ఆమె పర్స్ దొంగిలించాడు. అందులో ఆమె చెక్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్ వున్నాయి. ఆమె వెంటనే సెక్యూరిటీ స్టాఫ్‌ని పిలిచింది. కొద్ది నిమిషాల్లో వచ్చిన పోలీసులు ఏష్లిని అరెస్ట్ చేశారు. అతన్ని వెతికితే, అయిదు డ్రైవింగ్ లైసెన్స్‌లు, అనేక క్రెడిట్ కార్డులు, చెక్‌బుక్‌లు అతని దగ్గర దొరికాయి. అవన్నీ ఆ సూపర్ బజార్‌లో పనిచేసే స్టాఫ్‌వే.



ముంది.

అతడు చెప్పినట్టే వెళ్ళి పోస్టుచేసి వచ్చాడు.

ఆఖరి బాధ్యత కూడా తీర్చేసుకున్న దానిలా.

అతడు వచ్చేసరికి ఆవిడ నిర్జీవంగా పడి వుంది.

***

బుజ్జి పిన్ని, చిన్నాయ్ పిన్ని, రమణి పిన్ని, సుబ్బి మావయ్య, సత్తి మావయ్య, వాసు మావయ్య – అమ్మ... నాన్నా... బతికున్నప్పుడు లేని ఆప్యాయతలు శవంగా చూస్తోంటే కన్నీళ్ళవుతున్నాయి. వాటిలో ఎన్ని మనసు నుంచి వచ్చినవో, ఎన్ని 'ఫార్మాలిటీ' కోసం వచ్చాయో –

అమ్మమ్మకి తెలుసు.

సుదర్శనం అందరికీ దూరంగా నిల్చుని ఉన్నాడు. అందరూ శవం మీద 'పడి' ఏడుస్తున్నారు. అతనికి గుండె లోతుల్లో దు:ఖం నిక్షిప్తమై పోయింది. అది కన్నీటి రూపంలో బయటకు రావట్లేదు. అనంతమైన భారాన్ని హృదయంలో పెట్టిన ఫీలింగ్. ముఖ్యంగా ఎదురుగా కనిపిస్తున్న హిపోక్రసీని చూస్తోంటే అతని మనసు వణికిపోతోంది. అమ్మమ్మను వీళ్ళందరికీ దూరంగా – ఈ ప్రపంచానికే దూరంగా – స్వర్గం దగ్గరకు తీసుకెళ్ళి వదిలేయాలనిపిస్తోంది. అమ్మమ్మ ఆత్మ వెళ్ళిపోయిందో లేదో తెలీదు. ఈ భౌతికాకృతిని కూడా వీళ్ళ నుంచి రక్షించుకోవాలనిపిస్తుంది.

శవం లేచింది. మగవాళ్ళు దానితోపాటు శ్మశానానికి బయలుదేరారు. అతడు మాత్రం భావరహితమైన ముఖంతో ఇంట్లోనే వుండిపోయాడు.

మధ్యాహ్నం కర్మ జరుగుతుండగా ఆకుపచ్చ రంగు చెక్కగేటు శబ్దం చేసింది. సుదర్శనం అటు తిరిగాడు.

''పోస్ట్'' అంటూ బంట్రోతు లోపలకొచ్చి ఓ ఉత్తరం ఇచ్చేసి వెళ్ళాడు.

దాని మీద అడ్రస్ అమ్మమ్మ దస్తూరితో వుంది.

***

పెద్దోడు, సుబ్బి, సత్తి, బుజ్జి, చిన్నాయ్, రమణి – అమృతా – అందరికీ–

ఏంటర్రా ఏడుస్తున్నారా? ఏడవకండి. నేను వెళ్ళిపోయినా, పైనుంచి మిమ్మల్ని చూస్తూనే వుంటానుగా. ముఖ్యంగా ఈ ఉత్తరం ఎందుకు రాస్తున్నానంటే.

ఈ ఇల్లు ఏం చేస్తారో మీ ఇష్టం. నా చంద్రహారాన్ని పెద్దకోడలికి, మెడలో పూసల గొలుసు రెండోదానికి, బీరువాలోని వడ్డాణం, గాజులు మూడో కోడలికి ఇద్దామనుకుంటున్నాను. (ముగ్గురు కోడళ్ళ ముఖాల్లోనూ వెలుగు క్షణంపాటు కదలాడింది) అమ్మాయిలు నలుగురికీ తలో అయిదు వేలు ఇవ్వండి (డబ్బంతా బీరువాలో వుంది) పెద్దోడికి సన్మానం బాగా జరగాలని కోరుకుంటున్నాను. వాడి కొడుక్కి నా ముద్దులు. శ్రావ్యకి, చింటూకి, రోజాకి అందరికీ నా ముద్దులు. బుజ్జి కొడుకుని మొన్నే కాలేజీలో చేర్పించిందిగా. దానికో పదివేలిస్తే పాపం సర్దుకుంటుంది. (అవును, 'పాపం సర్దుకుంటుంది' – బుజ్జి ముఖంలోని బాధ చేత్తో తీసేసినట్టు మాయం) చిన్నాయి కూతురు పెద్దమనిషి అయిందిగా – దానికో... ... ... నా పెద్దకొడుక్కి కూడా ఒక ఉత్తరం రాసేను దీనితో పాటు. దాన్ని తప్ప వాడికి ఇంకేమీ ఇవ్వదలచుకోలేదు (వాసు మావయ్య ముఖంలో ఆగ్రహం) ... ... ....

మౌనిక, విశాల్ (బుజ్జి పిన్ని పిల్లలు), జ్యోత్స్న, సమీర (చిన్నాయ్ పిన్ని పిల్లలు) శేఖర్ (సుదర్శనం తమ్ముడు) అందరికీ నా ముద్దులు, ఆశీస్సులూ.

ఇంకా ఎన్నో చెబ్దామనుకున్నాను. కానీ చేతులు సహకరించడం లేదు. ఉంటాను.

ఏడవకండేం.

– జ్ఞానప్రసూనాంబ

***


అప్పుడు ఏడ్చాడు సుదర్శనం. జనాలందరికీ దూరంగా కూర్చుని – ఒంటరిగా.

చచ్చిపోయే ముందు కూడా తన ఆస్తిని అలా పంచేసి పోయినందుకు కాదు. తనకేమీ చేయకపోయినా – కనీసం తనని పట్టించుకోకపోయినా అంత ప్రేమగా పంచినందుకు కూడా కాదు. బుజ్జి కొడుకు చేరిన ఇంటర్మీడియట్‌కే పది వేలిచ్చింది, ఇంత కష్టపడి తను ఇంజనీరింగ్‌లో చేరితే అందులో పదోవంతు కూడా ఇవ్వలేదు – అనే దు:ఖం కూడా కాదు.

తన గురించి వ్రాయలేదు.

ఇంకా పేరుపెట్టని వాసు మావయ్య కొడుకుని – మొన్ననే పెద్దమనిషి అయిన జ్యోతిని – ఆఖరుకి తన తమ్ముడు శేఖర్‌ని – అమ్మమ్మ పిల్లల గురించి

# శుమైతాంగి



మొన్న మొన్నటిదాకా ఎక్కడికైనా కాలినడకన వెళ్లడమే ఎక్కువగా వుండేది. తలమీద బరువులతో వెళ్లేవారు. కూరలు, పళ్ల తట్టలలో తలమీద పెట్టుకుని అమ్మేవారిని యిప్పటికీ చూస్తూనే వుంటాం. అలాగే ఎండుగడ్డి, పచ్చిగడ్డి, బియ్యం, పప్పులు మనుషులే రవాణా చేసేవారు. ఎక్కడైనా వారికి బరువు దింపుకోవాలనిపిస్తే, కాసేపు విశ్రాంతి కావాలనిపిస్తే? బరువులను నేలపై దింపితే మళ్లీ తలమీద ఎత్తడానికి ఎవరి సాయమో కావాలి. అతి తక్కువ జన సంచారం వుండే ఆరోజులలో మనిషి వెంటనే దొరకడమూ సమస్యే.

అందుకే ప్రజాహితంలో భాగంగా అక్కడక్కడ, దారిపక్కన రెండు రాళ్లను నిలువుగా పాతి, అడ్డంగా మరో రాయిని వేసేవారు. అడ్డంగా వుండే రాయి సగటు ఎత్తు మనిషి తలకు సమంగా వుండేది. తట్టని, మోపుని, బస్తాని దాని వద్దకు వెళ్లి అక్కడ దించేవాళ్లు. తిరిగి తలపైకి ఎత్తుకోవడం సులువుగా వుండేది. ఇవి తమిళనాడులో గ్రామ ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తాయి. మన రాష్ట్రంలో కూడా చిత్తూరు, అనంతపూర్ జిల్లాలలో యిలాంటి రాతి అమరికలు కనిపిస్తాయి. దీనికి ''శుమైతాంగి'' అని చక్కని పేరుంది. అంటే బరువు మార్చుకునే సదుపాయం అన్నమాట.



వాళ్ళ పిల్లలు ప్రతి ఒక్కరి గురించి - అందరి గురించి రాసింది.

తాను తప్ప. మరి తనేమయ్యాడు? ఉత్తరం రాసేటప్పుడు పక్కనే వున్నాడుగా. అందుకే ఉత్తరంలో ప్రస్తావించలేదా? దూరంగా వుంటేనే ప్రేమ గుర్తింపబడుతుందా?

కంటి నుంచి జారిన సన్నని కన్నీటి బిందువుని తుడుచుకుంటూ అనుకున్నాడు.

''అమ్మమ్మా! నీ ఈ ఆఖరి ఉత్తరంలో నా పేరు - కనీసం - 'పండు' అని అయినా నువ్వు రాసి వుంటే ఎంత బావుండేది! దాన్ని నేను జీవితాంతం నాతో పాటు భద్రంగా దాచుకునే వాడినిగా.

సరే. దాచుకోవలసింది నీ దస్తూరీని కానీ నా పేరుని కాదుగా. దాచుకుంటాను. ఈ ఉత్తరాన్ని - దీంట్లో నా గురించి లేకపోయినా - జీవితాంతం భద్రంగా దాచుకుంటాను''

అందరూ చదివేసి కిటికీలో మూల పడేశాక, ఆ ఉత్తరాన్ని తీసుకుని జాగ్రత్తగా జేబులో పెట్టుకున్నాడు సుదర్శనం.

***

ఈ 'గుర్తింపబడకపోవటం' అనేది మనిషిని చాలా కృంగదీస్తుంది. ముఖ్యంగా తన 'ప్రేమని' గుర్తించకపోవటం.

అతడు అదే ఆవేదనతో హాస్టల్‌కి చేరాడు. అతని మనసులో ఎవరిమీద కోపమూ అలకా లేవు. అమ్మమ్మ తన ఆఖరి ఉత్తరంలో తన గురించి రాయలేదు. తనని గుర్తు చేసుకోలేదు. అదే అతని హృదయాన్ని కోస్తోంది. ఆవిడని నిర్లక్ష్యం చేసిన వాళ్ళని - ఆవిడపై ప్రేమానురాగాలు ఏమీలేని వాళ్లందరినీ గుర్తుచేసుకుంది. తాను మాత్రం దూరమయ్యాడు. అది చాలదా తలచుకోగానే కన్నీళ్ళు తెప్పించటానికి.

సుదర్శనం ఆ నిస్పృహ మధ్య మంచం మీద కూలబడి సూట్‌కేస్ తీస్తుండగా - వార్డెన్ వచ్చి ''నీకో ఉత్తరం వచ్చిందోయ్'' అని ఇచ్చాడు. అతడు అనాసక్తిగా దాన్ని చేతిలోకి తీసుకున్నాడు. దానిమీద చేవ్రాత చూడగానే క్షణంపాటు గుండె ఆగి కొట్టుకున్నట్టయింది.

వంకరగా వున్న దస్తూరి... చేయి వణుకుతుండగా వ్రాసిన దస్తూరీ...

ఒకప్పుడు తను రాసిమ్మని అడిగితే 'రామలాలి' వ్రాసిచ్చిన అమ్మమ్మ దస్తూరీ...

''నాన్నా!

ఎలా వున్నావు? నేను చచ్చిపోయానని బాధపడుతున్నావా? ఎందుకు? మళ్ళీ వస్తానుగా నీ కడుపున కూతురుగా పుట్టటానికి.

అందరికీ అన్నీ పంచేశాను నీకేమీ ఇవ్వలేదని బాధపడుతున్నావా?

డబ్బు పోసి తెంచేసుకోగలిగిన బంధాలన్నీ తెంచేసుకున్నాను. కానీ నీ రుణం ఎంత పోసుకుని తీర్చనురా నాన్నా? ఒకప్పుడు చచ్చి నీ కడుపులో పుడతానని చెప్పాను. అది దేవుడి చేతిలో వుంది. ప్రస్తుతానికి నీ రుణం ఏమిస్తే తీరుతుందో తెలీక - దానిని ఏమిచ్చీ తీర్చుకోలేక -

కొండంత (కొట్టివేత) హిమాలయాలంత పుణ్యాన్ని మాత్రం నీ చేతుల్లోనే వదిలేసి పోతున్నాను. అది నాకు సేవచేసిన పుణ్యం మాత్రమే కాదు, నేను చేసిన పుణ్యం. మీ తాతయ్య పేరుతో బావులు తవ్వించిన పుణ్యం, మీ తాతయ్య చేసిన దానాల పుణ్యం 'నాదంటూ' ఏదైనా పుణ్యం మిగిలుంటే అదంతా - దాన్నంతా నీకే వదిలేస్తున్నాను. పోయేటప్పుడు మనతో పాటు కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, డబ్బులు, నగలు, భూములూ - ఏమీ రావు.

ప్రేమ - పుణ్యం తప్ప.

అందుకే - ఆ రెండూ నీ కోసం అట్టే పెట్టి వెళ్తున్నాను. ఖాళీ చేతుల్తో.

నేను నరకానికే వెళతానో స్వర్గానికే వెళతానో తెలీదు. ఎప్పటికైనా నీ చేతుల్లోకే రావలసినదాన్ని. నీకో కూతురు పుడితే అది నేనే అని గుర్తుంచుకుంటావు కదూ. ఇప్పుడు చేసిన సేవలన్నీ అప్పుడు మళ్ళీ చేస్తావు కదూ.

అప్పుడు నన్ను ముద్దు పెట్టుకుంటావు కదూ.

నా పెద్ద కొడుకుకి నేను రాస్తానని చెప్పిన ఉత్తరం ఇదే నాన్నా.


సరి ఉంటానే.

మళ్లీ వస్తాను. నిన్ను నిజంగానే నాన్నా! అని నోరారా పిలుచుకోవటానికి.

ఉంటాను నాన్నా. - జ్ఞాన ప్రసూనాంబ (కొట్టివేత)

- అమ్మమ్మ.''

## మా తెలుగుతల్లికి మల్లెపూదండ



టంగుటూరి సూర్యకుమారి

టంగుటూరి సూర్యకుమారి పేరు చెప్పగానే గుర్తు వచ్చేవి దేశభక్తి పాటలు. మరీ ముఖ్యంగా శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగు తల్లికి...' పాట. కొన్ని పాటలపై కొందరి ముద్ర బలంగా వుండి, తర్వాత ఎవరు పాడినా శ్రోతలు చప్పరించేస్తారు. శ్రీరంగం గోపాలరత్నం 'ఒక పిలుపులో పిలిచితే పలుకుతావట', శోభారాజ్ గొంతులో అన్నమయ్య పదాలు, వరలక్ష్మి బాలసరస్వతి పాడగా మాత్రమే మెచ్చేవి కొన్ని ఉదాహరణలు.

జాతీయ గీతాలు విన్నవారు సినిమాలో వేషాలు యిచ్చారు. పాటలు పాడించారు. 1939లో వాహినీ వారి 'రైతుబిడ్డ'లో 'వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్' పాట పాడారు సూర్యకుమారి. ఆవిడ హీరో చెల్లెలు వేషాలు ఎక్కువ పోషించేవారు. ఆమె కథానాయికగా నటించిన ఏకైక చిత్రం 'మరదలు పిల్ల'. నేటి మన చీఫ్ సెక్రటరీ మోహన్‌కందా బాల నటుడుగా నటించిన చిత్రం యిది. 1951లో తయారైన యీ చిత్రంలో బాల మోహన్‌కందాని లాలిస్తూ లాలపోస్తూ 'నేడు నాటిన మొలక...' పాడిన పాటలో దేశభక్తి మెండుగా వుంటుంది. హిందీ, తమిళ, కన్నడ తెలుగు భాషా చిత్రాలలో వెరసి పద్నాలుగింటిలో సూర్యకుమారి నటించారు. 1937లో విప్రనారాయణలో అతిథి పాత్రలో ఆమె కనిపిస్తారు. 1943లో నిర్మించిన 'కృష్ణప్రేమ' చిత్రంలో ఆమె నారద పాత్రలో కనిపిస్తారు. ఆనాటి ప్రేక్షక శ్రోతలు సూర్యకుమారి పేరు గుర్తుకు వస్తే పులకరించిపోతారు. ఆంధ్రకేసరి ప్రకాశం సోదరుని కూతురు సూర్యకుమారి.